# వెలి

నల్లటి !—చిక్కటి !!—మేఘం ఆకాశాన్నంతటినీ ఆవరించేసుకునుంది. తెరమీద తెర, తెరమీద తెర యింకా అలావచ్చేస్తున్నాయి మేఘాలు. కళ్లు చీకట్లుకమ్మేటట్లుపద్రంగా మెఱుస్తున్నాయి మెఱుపులు. శ్మశాన భూమిలోపడి నరు డేడుస్తూన్నట్లు 'దీ!' మంటూ వీస్తూం దారుణగాలి ;—ఏడుస్తూ మధ్యమధ్య వెక్కుతూన్నట్లునుస్తున్నాయూ ఉసుములు ; - వెక్కుతూ మధ్యమధ్య దగ్గుతూన్నట్లు పడుతున్నాయూ పిడుగులు. గాలివల్ల ధూళంతా రేగిపోయింది. చినచిన్న చినుకులుకూడా పడుతున్నా యక్కడక్కడ.

బుడ్డీదీపం పట్టుకుని రెండుమూడుసార్లొచ్చిందా స్త్రీ, కుటీరంవెలుపలకు ; భయం వేసిందిగబోసు వెంటనే లోపలి కెళ్ళిపోయింది. ఆకుటీరానికి దూరాన్ని—చాలా దూరాన్ని (అరమైలుదూరంలో)——మరో కుటీరం ప్రక్కనే మిణుకుమిణుకు మంటూ మండుతూవుంది కొంత చితాగ్ని. వింటే ఉపద్రవైన భయంవేసేటట్టదోమోస్తరు ఏడుపుస్వరంతో మండుతూం దా అగ్ని.

ఆస్త్రీ అలాపైకి వస్తూంది, లోపలికొస్తూంది. లోపలనుంచి అదోమోస్తరు హీనస్వరంతో—అదోమోస్తరు గద్గదస్వరంతో పిలుపువినబడ్డది. ఆమె వెంటనే లోపలికి వెళ్లిపోయింది. లోపల్ని వొకుక్కిమంచంమీదను చేతులానుకుని కూర్చునివున్నా డోపురుషుడు క్రిందను. 'పాలుకావాలంటున్నాడు' అని చెప్పే డతడామెతో. కళ్ళమ్మట రెండు నీళ్లు జారవిడుస్తూ 'పోనీ ఆగ్లాసులో వున్న నీళ్లు పట్టండి దాహమేనా తీరుతుంది' అని అన్నాదావిడ. అతడు మంచినీళ్లు నోట్లోపోసేడు ; కాని త్రాగలేదు. బలవంతాన్ని పోసేడు ; కాని కక్కేసేడు. 'ఇలావచ్చివళ్లుచూడు. ఎంతవేడిగావుందో!' అని అన్నా డతడామెతో పిల్లడివొంటిమీద చేయివేస్తూ. 'అబ్బా! చాలవేడిగానే వుంది విసురుతానుండం డొకమారు. చెమటలు పోస్తూన్నట్లున్నాది.' అని ఆవిడ విసనకర్రతీసుకుని విసురుతూవుండి, పిల్లాడికి ఊపిరి సలుపదేమోనని మళ్లీ మానేసింది.

'నాన్నా! - నాన్నా! - పలకవేమిఁ నాన్నా? నామీద నీకు కోపమా? నేనేంజేసేనమ్మా, నిన్ను? అంత కోపమా నామీద! పోనీలే ; ఒక్కసారి పలకవూ? నామీద దయలేదూ?....' అని పిల్లాడిమీద ముఖంపెట్టి, కళ్లమ్మట నీళ్లుతెచ్చుకుంటూ పలకరించిందామె. పిల్లాడేమీ ఉలక లేదు, పలకలేదు. 'ఎందుకలా చెదరగొట్టేస్తావు పిల్లాణ్ణి' అని ఆతడు కోపడ్డాడు.

భయ వుట్టిపడేటట్లా అతిగంభీరంగా అరుస్తూంది గుడ్లగూబ కుటీరానికెదురుగా వున్న చెట్టుమీదనే కూర్చుని. ఒకసారి పైకివచ్చి, మళ్లీ లోపలికెళ్లిపోయిందా స్త్రీ. వెళ్లి పిల్లడి మంచంమీదనే కూర్చుంది. అతడు కూడా ఓమారు పైకివెళ్లేడు ; కాని, భయంవేయడంవల్ల తిరిగి వచ్చేసేడింట్లోకి 'పులుగు కూడా అరుస్తూంది! చూడు, అదుగో అరుపు!' అని అన్నాడతడామెతో. 'భయవేస్తూవుంటే మీరొక్కరూ వెళ్లకండి! నేనుకూడావస్తా'నని అన్నాదామె. 'పిల్లడి దగ్గర నువ్వుండు. నేనెలాగో వెళ్లివస్తా,'

అన్నాడతడు....

'పిల్లడు బెదురుతున్నాడండి! ఒకమారిలావచ్చి పట్టుకుందురూ. పిచ్చిపిచ్చి కేకలేస్తున్నాడు.' అని అన్నాదామె. గద్గదస్వరంతో పిల్లాడిని పట్టుకుంటూ 'నాకు కూడా భయంవేస్తూంది. మరినేనిక్కడుండలేను. మరోమారు వెళ్లి, బ్రతిమాలి పిలుస్తా.' అని అతడామెతో చెప్పి పైకివచ్చేసేడు. దిక్కులు చూసుకుంటూ తడబడే అడుగులతో మెల్లగా వెళ్లేడతడా కుటీరాలదగ్గరకు. అతనివెనకాలె వచ్చింది గుడ్లగూబకూడా ఎంతో భయంకరంగా - ఎంతో గంభీరంగా అరుస్తూ. గద్గదస్వరముతో 'తలుపుతీయరూ? తలుపుతీయరూ! భయవేఁస్తూంది తలుపు తీయరూ ? - ఇంకెప్పుడూ పంచమజాతివాళ్లతోకూడి....ఇంకెప్పుడూ అలాంటి కులవిరుద్ధమైనపనిని చేయను. తలుపుతీయరూ? ఒక్కమారు రారూ మాయింటికి. భయమేస్తుందండి! తలుపుతీయరూ ?' అని అంటూ తట్టేడో కుటీరపు తలుపుని. ఒక పావుగంటలా కొట్టేసరికి పైకివచ్చేరు ఆకుటీరాలలోనున్న వాళ్లంతా. 'పో! పోవేఁ ? పో! వెళ్లు! నిన్ను వెలేసేము, ఇక్కడికిరాకు. మమ్మల్ని నిద్రపోనీకుండ ఎందుకుపిలుస్తావు ? పో!' అని నలుగురూ కలిసి కర్రలుచ్చుకుని అతని నడుంమీదవేసి వాళ్లకుటీరాల్లోకి వెళ్లిపోయారు. 'బాబోయ్! ప్రాణంపోయిందీ! రక్షించు బాబోయ్! దేవుఁడా! ....అమ్మా!' అంటూ పడిపోయాడతడా ప్రక్క నున్న పొదల్లో.

కొంతసేపటికి ఓపిలుచేసుకుని మోకాళ్ళమీద చేతులానుకుని కాని పాపం లేవలేకపోయాడు—కూలబడిపోయాడు క్రిందను! మళ్ళీ లేచాడు మెల్లగా నడుంమీద చేతులానుకుని మెల్లగా నడవడం మొదలెట్టాడు. భయంమరింత వేస్తూంది. మెల్లిగా ఎలాగో జేరుకున్నాడింటికి. కుటీరపుతలుపు పట్టుకుని పిలచేడు హీనస్వరంతో ఆమెను. కంగారుతో వచ్చిందామెపైకి 'ఏం! ఏమైంది!' అని అంటూ. 'పిలిచేను - పైకి....అంతా వచ్చి, నన్ను ...నన్ను ... నడుంమీద .... అబ్బా! నొప్పి!....కర్రతో ... కొట్టి... పోయారింట్లోకి! అమ్మో! నొప్పి! పిల్లడేడీ?' అని అన్నాడు 'ఆఁ! ఆఁ! ఎంతపని! కొట్టేరు! అయ్యో! ... కళ్ళుమూస్తున్నారేమండీ! ఆఁ! ఆఁ! పిల్లాడండీ! పిల్ల ...డు! పి ...ల్ల ...డు....' అంటూ కిందను పడిపోయి కళ్ళుమూసిందామె. అంతానిశ్శబ్దం!....

'దాహం! దాహవేఁ, అమ్మా! దాహం పీకెండిపోతూందే. మంచినీళ్ళివ్వవే, అమ్మా! మంచినీళ్ళే!' అని పిలుస్తున్నాడు పిల్లడు. ఇంకా అలాపిలుస్తూనేవున్నాడు; కాని ఎవళ్ళూ పలకరు.

—చిట్టి సుందరరావు.

## జనని

చిఱుతప్రాయంబునం దెదఁజేర్చియుండి
యమృత సమమైనయట్టి స్తన్యంబునిచ్చి
కంటికిని రెప్పపోలికఁ గాచుజనని
సౌఖ్యమెఱుగని జన్మంబు జన్మమగునె?
సాత్వికాహారనియమంబు నలిపికొనుచు
మాతృపర్యంకపీఠ సన్మాన్యుఁడగుచు
విమలసంతోషసామ్రాజ్య విభుడనంగఁ
జెలగి బాల్యసుఖంబును జెందనట్టి
జనుని జన్మాన నేముండు సార్థకంబు!

—ముక్కవిల్లి వెంకటనారాయణ బి. ఏ.